| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | Train of SPE & ACB CASES HYDERABAD CC.No:96/ 2021<br>FIR No.1/ 2010, CID PS Hyder-abad | 109 IPC, 12(b) & 13(c) of PC Act,1988<br>Allegation of Misappropriation, Criminal Breach of Trust, Cheat-ing and Falsifi-cation of Accounts | | | |
| 7 | **10-CHE VELLA** | **KASANI GYANESH WAR** | 1.CC No.19 of 2023, Hon'ble I Addl.Chief Judge Cum Spl.Judge for SPE & ACB Cases Court at Hyderabad<br>FIR No:43 of 1997, P.S. CID TS HYDERABAD | U/s. 447, 420 r/w 120-B of I.P.C.<br>It is alleged that being a public representative connived with A-3 to A-5 who are the public servants committed irregularities and malpractices in the construc-tion and allot-ment of houses to economically weaker section person | **-NA-** | **-NA-** | **-NA-** |
| 8 | **11-MAHA BUBABAD (ST)** | **MALOTH KAVITHA** | 1.CC.No:23/ 2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL<br>FIR No.121 of 2014 Police Station Gudur<br>2.Chargeshe et Not Yet Filed<br>FIR No:53 of 2024 PS PS Dummugu-dem | U/s.171(e)(f)18 8 R/w. 34 IPC Sec.127(a) RP Act<br>Distributing Money to the Voters<br>U/s.188, 171(C) of IPC<br>Meeting without prior permission | Spl. Ses-sions Court of trial of criminal cases relating to MP's/ MLA's **24.7. 2021** | Section 171-E read with Section 171-B and Sections 188 of I.P.C. Case No:22 of 2021 Spl.Ses-sions Court of trial of criminal cases relating to MP's/MLA's imposed punish-ment of 6-months rigorous imprison-ment and Rs. 10,000/- fine | The Hon' ble High Court of-Telangana acquitted in Crl. Appeal No: 292 of 2021 dated 09.09.202 1 and ended in acquittal |
| 9 | **12-NAGAR-KURNOOL (SC)** | **PRAVEEN KUMAR REPALLE SIVA** | 1.-Not Appli-cable-<br>FIR No.90/2023, Bejjur PS, Kumaramb-heem, Asi-fabad District<br>2.-Not Appli-cable-FIR No:221/2023, Kagaznagar Town Police Station, Kumaram bheem Asifa bad District<br>3.-Not Appli-cable-FIR No:234/2023, Kagaznagar Town Police Station, Kumaram bheem Asifa bad District<br>4. –Not Appli cable- FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District<br>5.-Not Appli-cable-FIR No.144/2021, Karimnagar III Town Police Sta-tion, Karim-nagar District | U/S.188 of IPC<br>It is alleged that, conducted public meeting at Munjampally Village and violated model code of con-duct.<br>Sec.188 of IPC r/w 7 RIA<br>It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and vi-olation of model code of conduct.<br>Sec.395,307,427 171-F, r/w 34 of IPC<br>It is alleged that stopped the vehicle of the complainant and damaged the vehicle, snatched 25,000/- and attempted to kill.<br>Sec.143,341,18 8,r/w 149 IPC<br>It is alleged that being a member of an unlawful assembly conducted rally with BSP party flags beyond the permitted route<br>153-A,295-A, 298 R/W 34<br>It is alleged that promoting en-mity between different groups on ground of religion, race place of birth residence, lan-guage etc and doing acts prej-udicial to main-tenance of harmony | **-NA-** | **-NA-** | **-NA-** |
| 10 | **17-KHAM-MAM** | **NAGE SWARA RAO NAMA** | 1.Crime No:67/2010 of PS Dharmabad, Nanded Dist.Mahas-tra State on the file of JMFC of Dharmabad CrimeNo:67/ 2010 of PS Dharmabad, Nanded District, Maharashtra State<br>2.CC.No:676 /2014 3rd Addl.Judicial Magistrate of First Class (Criminal Court for Agency Areas), Bhadradri Kothagudem<br>CR No 146/14 of PS Paloncha Town, Bhadradri Kothagudem District, Telangana State | U/Secs. 353,324,332, 336,337,323, 504,506,109 r/w 34 IPC<br>Alleged to have obstructed the duties of Public Servant<br>U/Secs 188 IPC and 123 of RP Act<br>Alleged to have held public meeting in violating election code | **-NA-** | **-NA-** | **-NA-** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of constituency.

**Sd/- Signature of the Officer bearer of the Political Party**
**Name and Designation: SOMA BHARATH KUMAR**
**General Secretary**
**BHARAT RASHTRA SAMITHI**
**Telangana Bhavan, Road No.10,**
**Banjara Hills, Hyderabad-500034.**

# వారసుల అడ్డా కాంగ్రెస్

- **ఎన్నో దశాబ్దాల నుంచి అదే తీరు**
- **రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఇదే ఫార్ములా**
- **ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురికి టికెట్లు**
- **ఆ ఫార్ములాతోనే పదవుల పందేరం**
- **పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారసులకే సీట్లు**
- **గురివింద తరహాలో ఇతరులపై విమర్శలు**



హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): కుటుంబ రాజకీయాలంటూ బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నేతలు అనుక్షణం విమర్శలు గుప్పిస్తూ ఉంటారు. కానీ, కుటుంబ రాజకీయాలకు, వారసత్వ రాజకీయాలకు పుట్టినిల్లే కాంగ్రెస్ పార్టీ. నిజానికి కుటుంబ రాజకీయాల గురించే మాట్లాడే నైతిక అర్హతే ఆ పార్టీకి లేదు. జాతీయ రాజకీయాల్లో మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ.. ఇలా నాలుగైదు తరాలుగా కాంగ్రెస్ పార్టీపై ఈ కుటుంబ ప్రభావం, ఆధిపత్యం కొనసాగుతున్నది. వివిధ రాష్ర్టాల్లోనూ అదే సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ పెంచి పోషించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ చిరకాలంగా వారసత్వ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. అనేక కుటుంబాలు ఆ పార్టీలో వివిధ పదవులు అనుభవిస్తున్నాయి. రాష్ట్ర స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి దాకా కాంగ్రెస్‌లోని ఇతర నేతలను ఎదగనివ్వకుండా పార్టీపై వీళ్లే పెత్తం చెలాయిస్తున్నారనే విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. కొన్ని కుటుంబాల చేతుల్లో కాంగ్రెస్ బందీ అయిందని ఆ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రేవంత్‌రెడ్డి:** కొడంగల్ నియోజకవర్గంలో చురుకైన నాయకులుగా కొనసాగుతున్న పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఏకంగా షాడో ముఖ్యమంత్రుల్లా వ్యవహరిస్తున్నారు. పరిపాలనలో నేరుగా జోక్యం చేసుకోవడంతోపాటు పార్టీలో, ప్రభుత్వంలో తాము చెప్పిందే వేదమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి, కొడంగల్‌లో కీలకపాత్ర పోషించిన ఈ ఇద్దరు రేవంత్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోకి మారిపోతున్నారు.

**మల్లు భట్టి విక్రమార్క:** ఖమ్మం జిల్లా వైరా మండలం లక్ష్మీపురానికి చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సొంత అన్న మల్లు రవి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులయ్యారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నారు. గతంలో ఆయన రెండుసార్లు నాగర్‌కర్నూల్ ఎంపీగా, మరోసారి జడ్చర్ల ఎమ్మెల్యే పనిచేయగా.. ఆయన అన్న మల్లు అనంతరాములు రెండుసార్లు ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన విషయం తెలిసిందే.

మరోవైపు భట్టివిక్రమార్క సతీమణి నందిని ఖమ్మం ఎంపీ టికెట్ కోసం ఇటీవల భారీ ర్యాలీలు నిర్వహించారు.

**పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి:** పాలేరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డి ఇప్పుడు ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి పోటీచేస్తున్నారు. పొంగులేటి తమ్ముడు ప్రసాద్‌రెడ్డి కూడా కాంగ్రెస్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. ఖమ్మం లోక్‌సభ సీటును ప్రసాద్‌రెడ్డి కూడా ఆశించారు. తమ్ముడి కన్నా వియ్యంకుడైతేనే మంచిదని భావించిన పొంగులేటి చివరకి రఘురాంరెడ్డికే టికెట్ ఇప్పించుకున్నారు. వాస్తవానికి రఘురాంరెడ్డి కుటుంబానికి కూడా సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్నది. ఆయన తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి కాంగ్రెస్ తరపున మూడుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపీగా గెలిచారు.

**జానారెడ్డి:** కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి గతంలో రాష్ట్ర మంత్రిగా, పార్టీలో కీలక నేతగా పనిచేశారు. ఆయన కుమారుడు జయవీర్ రెడ్డి ప్రస్తుతం నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. మరో కుమారుడు నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేస్తున్నారు.

**కోమటిరెడ్డి బ్రదర్స్:** నల్లగొండ జిల్లాలోని మరో రాజకీయ కుటుంబం కోమటిరెడ్డి కుటుంబం. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా కొనసాగుతుండగా.. ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి అసెంబ్లీలో మునుగోడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో సోదరుడు మోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు పవన్ కూడా నల్లగొండ రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మి ఇటీవల భువనగిరి ఎంపీ టికెక్‌ను ఆశించారు.

**ఉత్తమ్ కుమార్‌రెడ్డి:** నల్లగొండ జిల్లాలోని మరో కాంగ్రెస్ కుటుంబం ఉత్తమ్ కుమార్‌రెడ్డి కుటుంబం. ప్రస్తుతం ఉత్తమ్ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతుండగా.. ఆయన భార్య పద్మావతి కోదాడ ఎమ్మెల్యేగా ఉన్నారు.

### గుత్తా కుటుంబం

*శాసనమండలి చైర్మన్‌గా ఉన్న గుత్తా సుఖేందర్‌రెడ్డిది కాంగ్రెస్‌లోని అతిపెద్ద రాజకీయ కుటుంబాల్లో ఒకటి. గతంలో ఆయన మేనమామ ఎస్ జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా, చిన్నమ్మ కుమారుడు (తమ్ముడు) మలిపెద్ది సుధీర్‌రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా సుఖేందర్ రెడ్డికి చుట్టమే. జైపాల్‌రెడ్డికి సుఖేందర్‌రెడ్డి మేనల్లుడైతే, రేవంత్ సతీమణి జైపాల్‌రెడ్డి సోదరుడి కుమార్తె. ఇప్పుడు సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన భువనగిరి ఎంపీగా పోటీచేసేందుకు బీఆర్ఎస్ టికెట్‌ను ఆశించిన విషయం తెలిసిందే.*

**కడియం శ్రీహరి:** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేస్తున్నారు.

**మామిడాల యశస్విని:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని అత్త ఝాన్సీ కాంగ్రెస్‌లో కీలక నాయకురాలు. పౌరసత్వ వివాదం నేపథ్యంలో ఝాన్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోయినప్పటికీ ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గంలో ఆమె పెత్తనమే నడుస్తున్నది.

**గడ్డం వినోద్, వివేక్:** పెద్దపల్లి ఎంపీగా పోటీచేస్తున్న గడ్డం వంశీకృష్ణ తాత గడ్డం వెంకటస్వామి (కాకా) కేంద్ర మంత్రిగా పనిచేయడంతోపాటు పెద్దపల్లి నుంచి అనేకసార్లు ఎంపీగా గెలిచిన వ్యక్తిగా రికార్డు ఉన్నది. ఆయన కొడుకు గడ్డం వినోద్ గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. మరో కొడుకు గడ్డం వివేక్ పెద్దపల్లి ఎంపీగా పనిచేశారు. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా వినోద్, చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ కొనసాగుతున్నారు. ఇది చాలదన్నట్టు ఇప్పుడు వివేక్ కుమారుడు వంశీకృష్ణ పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. దీంతో కాకా కుటుంబం మూడు తరాల నుంచి ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నట్టయింది.

**షెట్కార్ కుటుంబం:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సురేశ్ షెట్కార్ కుటుంబం చెప్పిందే కాంగ్రెస్ మాట. గతంలో ఎంపీగా పనిచేసిన ఆయన ఇప్పుడు మళ్లీ లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. గతంలో సురేశ్ షెట్కార్ తాత అప్పారావు షెట్కార్, తండ్రి శివరావు షెట్కార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా పనిచేశారు.

**వెలిచాల రాజేందర్‌రావు:** కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత వెలిచాల జగపతిరావు కుమారుడు వెలిచాల రాజేందర్‌రావుకు ప్రస్తుతం కరీంనగర్ ఎంపీ టికెట్ ఇచ్చారు. జగపతిరావు గతంలో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు.

**శ్రీధర్‌బాబు:** ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా పనిచేసిన దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా కొనసాగుతుంటే.. ఆయన తమ్ముడు శీనుబాబు స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు.

**పట్నం మహేందర్‌రెడ్డి:** మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజ్యమేలుతున్నది. వికారాబాద్ జడ్పీ చైర్మన్‌గా పనిచేస్తున్న ఆయన భార్య సునీత.. తాజాగా కాంగ్రెస్ టికెట్‌పై మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీచేస్తున్నారు. మహేందర్‌రెడ్డి సోదరుడి కుమారుడు పట్నం అవినాశ్‌రెడ్డి జడ్పీటీసీ సభ్యుడిగా కొనసాగుతుండగా.. మహేందర్‌రెడ్డి సోదరుడు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు.

**మైనంపల్లి హన్మంతరావు:** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కుమారుడు రోహిత్ మెదక్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన హన్మంతరావు ఓటమిపాలవగా.. రోహిత్ మెదక్‌లో గెలిచిన విషయం తెలిసిందే.

**అసెంబ్లీలో ఎన్నికల్లో అదే తంతు:** నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ రాజకీయ కుటుంబాలకే కాంగ్రెస్ పెద్దపీట వేసింది. మాజీ ఎంపీ రాజేశ్వర్ రావు మనుమడు వొడితెల ప్రణవ్‌బాబుకు హుజూరాబాద్, మాజీ సీఎల్పీ నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డికి ఖైరతాబాద్, మాజీ మంత్రి చిట్టెం నర్సిరెడ్డి సమీప బంధువు చిట్టెం పర్ణికాకరెడ్డికి నారాయణపేట, మాజీ మంత్రి రత్నాకర్‌రావు తనయుడు జువ్వాడి నర్సింగరావుకు కోరుట్ల, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు డాక్టర్ రాజేశ్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ టికెట్లు ఇచ్చింది. నారాయణఖేడ్‌లో పట్లోళ్ల కిష్టారెడ్డి కుమారుడు పట్లోళ్ల సంజీవరెడ్డి, అందోల్‌లో దివంగత మాజీ ఎమ్మెల్యే సీ రాజనర్సింహ తనయుడు దామోదర రాజనర్సింహా, దుబ్బాకలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి వారసులుగా పోటీచేశారు. ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా భార్య కోట నీలిమను సనత్‌నగర్‌లో నిలిపింది. కాంగ్రెస్‌లో చేరుతానని ఇటీవల ప్రకటించిన పీసీసీ మాజీ అధ్యక్షుడు కే కేశవరావు కుటుంబం మొత్తం రాజకీయాల్లోనే ఉన్నది. ఆయన కుమార్తె విజయలక్ష్మి బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలిచి మేయర్ అయిన తర్వాత కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కేకే కుమారుడు విప్లవ్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ కుమారుడు సంజయ్ గతంలో కాంగ్రెస్ తరపున నిజామాబాద్ మేయర్‌గా పనిచేయగా.. మరో కుమారుడు అర్వింద్ ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీగా కొనసాగుతున్నారు. తండ్రి, సోదరుడు కాంగ్రెస్‌లో ఉంటే.. అరవింద్ మాత్రం బీజేపీ పంచన చేరారు.

# సీపీఎంతో పొత్తుకు కాంగ్రెస్ పాకులాట

- **కమ్యూనిస్టుల మద్దతు లేకుంటే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతమే**
- **అందుకే సీపీఎంతో పదే పదే చర్చలు**
- **మొన్న సీపీఎం ఆఫీసుకెళ్లిన డిప్యూటీ సీఎం భట్టి**
- **రేవంత్ స్వయంగా రావాలన్న సీపీఎం నేతలు**
- **వారినే ఇంటికి పిలిచి చర్చించిన రేవంత్**
- **పదవులు ఎరవేసి మద్దతు పొందే ప్రయత్నం**
- **భువనగిరి సీటు తమకే వదిలేయాలన్న సీపీఎం**



హైదరాబాద్, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల ప్రాపకం కోసం పాకులాడుతున్నది. ఇప్పటికే సీపీఐని తమ దారిలోకి తెచ్చుకున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎంతో పొత్తు కుదుర్చుకునేందుకు వెంపర్లాడుతున్నది. అసెంబ్లీ ఎన్నికలప్పుడు అలవిగాని హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఇప్పుడు రాష్ట్రంలో అడుగడుగునా ఎదురుగాలి వీస్తుండటమే ఇందుకు కారణం. ఇలాంటి పరిస్థితుల్లో ఇతరుల మద్దతు లేకపోతే పలు లోక్‌సభ స్థానాల్లో ఓటమి తప్పదని కాంగ్రెస్ ఆందోళన చెందుతున్నది. అందుకే సీపీఎంతో పొత్తు కుదుర్చుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, వీరయ్యతో గంటకుపైగా సమావేశమై పొత్తుపై చర్చలు జరిపారు. కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించి అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బేషరతుగా మద్దతిస్తే సీపీఎంకు ఓ ఎమ్మెల్సీ, ఓ జెడ్పీ చైర్మన్‌తోపాటు రెండు కార్పొరేషన్ పదవులను ఇస్తామని రేవంత్ ఆశచూపారు.

**రేవంత్‌ను లొంగదీయడమే లక్ష్యం**

అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ తమను అవమానించారన్న భావన సీపీఎం నేతల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో రేవంత్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు వారంతా అదును కోసం వేచిచూస్తున్నారు. వారు కోరుకుంటున్న పరిస్థితి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల రూపంలో వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పది రోజుల క్రితం సీపీఎం కార్యాలయానికి వచ్చి మద్దతు కోరినా కామ్రేడ్లు ఒప్పుకోలేదు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు రేవంత్ స్వయంగా సీపీఐ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ.. ఇప్పుడు రేవంత్ తమ కార్యాలయానికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించినట్టు తెలిసింది. రేవంత్ స్వయంగా తమను సంప్రదించి అడిగితే కాంగ్రెస్‌కు మద్దతు తెలుపడంపై ఆలోచిస్తామని భటి విక్రమార్కకు తేల్చిచెప్పినట్టు సమాచారం. దీంతో గత్యంతరం లేకనే రేవంత్ సీపీఎం నేతల బృందాన్ని తన ఇంటికి ఆహ్వానించి చర్చలు జరిపినట్టు వినికిడి.

**భువనగిరిలో పోటీకి సీపీఎం నిర్ణయం**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో మద్దతు ఇవ్వాలని కోరిన రేవంత్‌కు సీపీఎం ఝలక్ ఇచ్చింది. ఇప్పటికే భువనగిరిలో తమ అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్‌ను నిలబెట్టిన సీపీఎం.. అక్కడ పోటీలో కొనసాగాలనే నిర్ణయించింది. ఈ ఒక్క స్థానం తప్ప మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. కానీ, రేవంత్‌కు అత్యంత ప్రధానమైన స్థానాల్లో భువనగిరి ఒకటి. అందుకే ఆయన తన సన్నిహితుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇప్పించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చామల ఓడితే పార్టీలో రేవంత్‌కు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో చామలను ఏవిధంగానైనా గెలిపించుకునేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. అందుకే ఆయన మద్దతు కోసం సీపీఎంను ప్రాధేయపడినట్టు తెలుస్తున్నది. దీనితోపాటు రేవంత్ ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లడం.. ఆయన సోదరుడు వెంకట్ రెడ్డి సీఎం పదవికి అర్హుడంటూ మాట్లాడడం కూడా చామలను గెలిపించుకునేందుకేనన్న అభిప్రాయాలున్నాయి.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

**పొదుపు సొమ్ము వెనక్కి తీసుకునేందుకు చర్యలు**

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ ఉద్యోగులు రుణపరపతి సహకార సంఘం (సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనక్కి తీసుకునేందుకు వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించి చెల్లింపులు ప్రారంభించాలని సీసీఎస్ నిర్ణయించింది. వారంరోజుల్లోపే ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని సీసీఎస్ వర్గాలు వెల్లడించాయి. టీఎస్ ఆర్టీసీలోని ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరపతి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నెలనెలా వేతనంలోంచి కొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తక్కువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనక్కి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది. దీంతో 2020 అక్టోబర్ నుంచి అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో సీసీఎస్‌లో 51వేల మంది సభ్యులు ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 31వేలకే పరిమితమైంది. అసలు, వడ్డీ కలిపి ఆర్టీసీ యాజమాన్యం తమకు రూ.1,130 కోట్లు ఇవ్వాలని సీసీఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్టీసీ యాజమాన్యం ఎట్టకేలకు స్పందించి ప్రస్తుతానికి రూ.150 కోట్లు చెల్లించింది. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 10,600 పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో రుణం కోసం వచ్చినవి 6,800 కావటం విశేషం. ఉద్యోగ విరమణ చెందిన వారివి వెయ్యి, సభ్యత్వం రద్దు చేసుకున్న ఉద్యోగుల నుంచి 2,800 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. లోన్ అప్లికేషన్ల కోసం రూ.200కోట్లు.. రిటైర్మెంట్, సభ్యత్వం రద్దు చేసుకున్నవారికి రూ.90 కోట్లకుపైగా కావాల్సి ఉంటుంది. యాజమాన్యం ఇచ్చినవి రూ.150కోట్లు కాగా, సీసీఎస్ రూ.150 కోట్లను రుణంగా తీసుకుంటోంది. దీంతో దరఖాస్తుదారులకు అవసరమైన నిధులు సర్దుబాటు అవుతున్నాయని సీసీఎస్ ప్రతినిధి వెల్లడించారు.

**విజయవాడ-హైదరాబాద్ మధ్య 10 నిమిషాలకో ఆర్టీసీ బస్సు**

హైదరాబాద్-విజయవాడ రూట్‌లో ప్రతి 10నిమిషాలకో ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉంటుందని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. అందులో లహరి ఏసీ స్లీపర్ 2, నాన్- ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 2, ఈ-గరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 ఉన్నాయన్నారు. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి తిరుగుప్రయాణ టికెట్‌పై 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్ సైట్ http://tsrtconline.inని సంప్రదించాలని సూచించారు.